క్లుప్తంగా

ఎస్సైగా శ్రవణ్‌కుమార్



రాయపర్తి : స్థానిక పోలీస్‌స్టేషన్‌కు ఎస్సైగా బదిలీపై వచ్చిన కె.శ్రవణ్‌కుమార్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆయన హనుమకొండ పోలీస్‌స్టేషన్ నుంచి ఇక్కడకు బదిలీ కాగా స్థానికంగా పని చేసిన బదిలీపై రాయపర్తికి వచ్చినట్లు తెలిపారు. గతంలో ఎస్సైగా విధులు నిర్వర్తించిన వడ్డె సందీప్‌కుమార్ వీఆర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రవణ్‌కుమార్ మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ఎలాంటి సమస్యలున్నా తనను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా అనిల్



రాయపర్తి : బీజేపీ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన నూనె అనిల్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన్ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అనిల్ విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పాటుపడతామని చెప్పారు. పార్టీ సహకారంతో ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

జిల్లా ప్రచార కార్యదర్శిగా వడ్లకొండ రవి



బీజేపీ మండల అధ్యక్షుడిగా సేవలు అందించిన వడ్లకొండ రవిని జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయనున్నట్లు తెలిపారు. బీజేపీ హయాంలోనే ప్రజలకు సుపరిపాలన అందుతుందని చెప్పారు.

పేకాటరాయుళ్లపై కేసు



వర్ధన్నపేట : మండలంలోని కొత్తపల్లి శివారులోని కల్లు మండువాలో పేకాట ఆడుతున్న ఐదుగురి నుంచి సోమవారం రూ.10,170 నగదుతోపాటు రెండు సెల్‌ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న సమాచారం అందడంతో పోలీసులు దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఐదుగురి మీద కేసు నమోదు చేసినట్లు వివరించారు. నగదు, సెల్‌ఫోన్లు, పేక ముక్కలను మీడియాకు విడుదల చేశారు.

ఆర్థికసాయం



ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేటకు చెందిన అటికె రమేష్ తల్లి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి అతడి స్నేహితులు సోమవారం రూ.10 వేల సాయం అందజేశారు. తొలుత బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కోరె సుధాకర్, వెంకటనారాయణ, సుధాకర్, నర్సింహాచారి, మధుకర్‌రావు, వెంకన్న, లతీఫ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వైద్యశిబిరం

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నేడు (మంగళవారం) వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు స్థానిక పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ సరోజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో కలెక్టర్, డీఎంహెచ్‌ఓ ఆదేశాల వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్, ఈఎన్‌టీ, చిన్న పిల్లల, స్త్రీ వైద్య నిపుణులు రోగులను పరీక్షించి వైద్యసేవలు అందిస్తారని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

సమ్మె నోటీసు అందజేత

గూడూరు: మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్యులకు ఆరోగ్య మిత్ర రాసాల శ్రీనివాస్ సోమవారం సమ్మె నోటీసు అందజేశారు. వేతనాల పెంపు, ఆరోగ్య మిత్రలకు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలని,ఇతర సమస్యల పరిష్కారానికి చేపట్టిన సమ్మెలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.

అన్నదానం

తొర్రూరు రూరల్: తీజ్ పండుగను పురస్కరించుకొని దుబ్బతండాలో దర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం చేశారు. కౌన్సిలర్ సునిత జైసింగ్, ట్రస్ట్ వ్యవస్థాపకురాలు విమల మాట్లాడారు. ఏటా తీజ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కృష్ణ, జగదీష్, దినేష్, సుధీర్, జయపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



చెన్నారావుపేట : అక్కల్‌చెడలో రాఖీలు కడుతున్న మహిళలు



రాయపర్తి : వెంకటేశ్వరపల్లిలో..



నెక్కొండ : ఎమ్మెల్యేకు రాఖీ కడుతున్న కవిత



పర్వతగిరి : ఏనుగల్లులో..

ఘనంగా రక్షా బంధన్

జిల్లాలోని నర్సంపేట, చెన్నారావుపేట, వర్ధన్నపేట, పర్వతగిరి, చెన్నారావుపేట, ఖానాపురం, తదితర మండలాల్లో సోమవారం ఊరూరా రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోదరులకు అక్కాచెల్లెళ్లు రాఖీ కట్టి అనుబంధాన్ని పంచారు. పల్లెల్లో సందడి నెలకొంది. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, పట్టణాల్లోని ప్రధాన కూడళ్లు ఆడపడుచులతో కిటకిటలాడాయి. మహిళలు తమ సోదరులకు రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు. అన్నదమ్ములు సోదరిలకు చీరె, ఇతర బహుమతులు అందించి ఆత్మీయత చాటారు.

-సాక్షి నెట్‌వర్క్



దుగ్గొండి : జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్‌కు రాఖీ కడుతున్న మాజీ జెడ్పీ ఫ్లోర్‌లీడర్ స్వప్న



నెక్కొండలో..



చెన్నారావుపేట : మాధవనగర్‌లో..



వర్ధన్నపేట : అంబేడ్కర్ విగ్రహానికి..



నర్సంపేట రూరల్ : బాలుడికి రాఖీ కడుతున్న సోదరిలు



ఖానాపురంలో..



సంగెం : తిమ్మాపురంలో రాఖీ కడుతున్న మహిళలు

సంతోషిమాత ఆలయంలో పూజలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

నర్సంపేట : పట్టణంలోని సర్వాపురంలోని సంతోషిమాత ఆలయంలో సంతోషిమాత, హయగ్రీవస్వామి జన్మదిన వేడుకలు సోమవారం నిర్వహించారు. అర్చకులు నారాయణచార్యులు పూజాధికాలు, పంచామృత అభిషేకం చేశారు. అనంతరం పట్టు వస్త్రాలంకరణతోపాటు గణపతి, దుర్గ, లక్ష్మి, సరస్వతి, సంతోషిమాత, హయగ్రీవస్వామిలకు అర్చన చేశారు. వికాస తరంగిణి ఆధ్వర్యంలో కుంకుమ పూజ, శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహించారు. అర్చకులు రంగనాథ స్వామి హయగ్రీవ జన్మది వృతాంతం భక్తులకు వివరించారు. కార్యక్రమంలో వికాస తరంగిని బాధ్యులు ఎంపీ.కృష్ణారావు, వేంశెట్టి శ్రీనివాస్, మాదిశెట్టి శ్రీనివాస్, శ్రీధర్, భక్తులు స్వప్న, సంధ్య, విద్య, కృష్ణ, వేణు, తేజస్వి, హరీష్, ఆండాళ్, దేవిక, రేణుక, కల్పన, సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ

సంగెం : అర్హులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) చాట్ల యాకయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల ఖాతాల్లో మూడు విడతల్లో డబ్బు జమ అయినట్లు తెలిపారు. బ్యాంకు ఖాతాలు సరిగా లేని, కుటుంబ నిర్ధారణ జరగని, ఆధార్ నంబర్ తప్పుగా నమోదైన, పట్టాపాసు పుస్తకాల నంబర్లు లేని, బ్యాంకు ఖాతాకు ఆధార్‌లో ఉన్న పేర్లు సరిపోలని, తదితర కారణాలతో కొందరు రైతులకు అర్హులైనప్పటికీ రుణమాఫీ డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ కాలేదని పేర్కొన్నారు. 2018 డిసెంబర్ 12వ తేదీ నుంచి 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు రుణం పొందిన రైతులందరికీ జీఓ నంబర్ 567 ప్రకారం రుణమాఫీ వర్తిస్తుందని స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈనెల 20వ తేదీ నుంచి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి రైతుల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

నర్సంపేట : పట్టణంలో ఫొటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 185వ ఫొటోగ్రఫీ దినోత్సవాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ మండే డాగురే చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించి పతాకాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు గిరగాని దుర్గేష్ గౌడ్ మాట్లాడారు. ఐక్యతతోనే సమస్యలు పరిష్కరించుకోగలమని, ఆర్థికంగా బలోపేతం కాగలమని తెలిపారు. నూతన ఒరవడులకు అనుగుణంగా ఫొటోగ్రఫీలో మెళకువలు పాటించాలని సూచించారు. సాంప్రదాయ ఫొటోగ్రఫీని కాపాడుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు గట్ల అమరేందర్, ప్రధాన కార్యదర్శి దొంతి సంతోష్ గౌడ్, కోశాధికారి తక్కళ్లపల్లి సోమేశ్వర్, ఉపాధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సయ్యద్ జావిద్, నాయకులు ఆలంపల్లి నరేష్, బండారు సురేష్, కుసుమ శంకర్, భేతి విశ్వబంధు, భేతి కన్నయ్య, తాటికొండ శివ, శ్రీనివాసరెడ్డి, సిరిమల నరేందర్, వల్లాజి సతీష్, చేరాల రాజు, గిన్నారపు అనిల్, ఆకుల రాజు, ఆకారపు మోహన్, లింగాల వేణుగోపాల్‌రెడ్డి, కుసుమ కుమారస్వామి, వెంకటేశ్వర్లు, ఏకాంబరం, రమేష్, రాజ్‌కుమార్, శ్యామ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట : పతాక ఆవిష్కరణలో ఫొటోగ్రాఫర్లు



ఖానాపురం : జెండా ఎగరేస్తున్న స్వామి

ఖానాపురం : మండల కేంద్రంలో సంఘం అధ్యక్షుడు తడుగుల స్వామి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తోడి కోటి, ఉపాధ్యక్షుడు జాడి కిరణ్, కోశాధికారి పోలసాని రవి, ప్రధాన కార్యదర్శి తోడి కుమార్, గౌరవ అధ్యక్షుడు భయ్య శ్యామ్, నాయకులు వెంకటేష్, నాగరాజు, శ్రీను, రాజు, ప్రవీణ్, కార్తీక్, సతీష్, శ్రీను, సాయి, వాసు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ మండే డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. అనంతరం సీనియర్ ఫొటోగ్రాఫర్ కేశబోయిన నర్సింహరాములును శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పుట్ట రాజు, కోశాధికారి దొంతి సతీష్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఎగ్గడి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు మండ కార్తీక్, మండల సభ్యులు రామగిరి లక్ష్మణ్, పోలు రాజు, ఇరుకుల రవి, మహేష్, అమ్మ రాజు, అలువాల శ్రీను, కొక్కు రాంనర్సయ్య పాల్గొన్నారు.

రాయపర్తి : సంఘం మండల అధ్యక్షుడు పోగుల కొండ అశోక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ మండే డాగురే చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్ గౌడ్, విష్ణు, రాజశేఖర్, గాజుల రాజు, పాము భరత్, గోరంట్ల ప్రభాకర్, గజవెల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి : లూయిస్ డాగురే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు



చెన్నారావుపేట : వేడుకలో అసోసియేషన్ సభ్యులు

మంత్రి సురేఖ జన్మదిన వేడుకలు



గీసుకొండ : ధర్మారంలో కేక్ కట్ చేస్తున్న శివ



సంగెం : పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

గీసుకొండ: రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను 16వ డివిజన్ ధర్మారంలో బొల్లం శివ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి ధర్మారం, జాన్‌పాక, కీర్తినగర్, గొర్రెకుంట క్రాస్‌రోడ్ మహాన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బొల్లం మధు, రాము, కృష్ణారెడ్డి, చక్రపాణి, రవి,అనిల్, కవిత, రేణుక, రాకేష్, రపెల్, శేఖర్, శశిధర్, విష్ణు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడిదల కట్టస్వామి, మందాడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. స్థానికంగా పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు జగన్నాథ ప్రవీణ్, బొమ్మల కట్టయ్య, తీగల రాజేష్, మెట్టుపల్లి ఏలియా, చెవ్వ మొగిలి, కడిదెల రామారావు, ఆగపాటి రాజు, ఎల్లయ్య, మల్లయ్య, సునీల్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఈద్గా, మసీదు అభివృద్ధే లక్ష్యం

ఖిలా వరంగల్ : ఈద్గా, మసీదు అభివృద్ధే లక్ష్యంగా 25 ఏళ్లగా పని చేస్తున్నట్లు ఖిలా వరంగల్ ఈద్గా అధ్యక్షుడు సయ్యద్ ఇర్ఫాత్, కోశాధికారి సయ్యద్ ఇబ్రహీం ఖలీల్, ప్రధాన సలహాదారు జబ్బార్ తెలిపారు. ఈద్గా మసీదు బాధ్యులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మసీదులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పలు ప్రాంత ముస్లిం పెద్దలు, ముస్లింలతో ఈద్గా, మసీదు కమిటీ ఎన్నుకోగా వక్ఫ్ బోర్డు నియామక పత్రాన్ని విడుదల చేసిందని గుర్తు చేశారు. ఈద్గా స్థల పరిరక్షణ కోసం ప్రహరీ నిర్మించామని, ప్రార్థనలు, నమాజ్ కోసం ఏసీలు, సీసీ కెమెరాలు బిగించినట్లు వివరించారు. ఖబ్రస్తాన్‌లో మృతదేహాలను సమాధి చేసేందుకు వెళ్లిన వారి నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తిని ప్రశ్నిస్తే తమపైనే అక్రమ కేసులు పెట్టినట్లు ఆరోపించారు. సమావేశంలో కమిటీ ప్రతినిధులు ముఖ్దూం, హసన్ అలీ బేగ్, మహబూబ్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జంధ్యాల పౌర్ణమి



వర్ధన్నపేట : మండలంలోని ఇల్లందలో పద్మశాలీ కులస్తులు సోమవారం ఘనంగా జంధ్యాల పౌర్ణమి నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ ఆలయంలో సామూహిక పూజలు నిర్వహించారు. అనంతరం వైదమంత్రాల నడుమ జంధ్యాలు మార్చుకోగా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బేతి సాంబయ్య మాట్లాడారు. ఆచారం ప్రకారం సాంప్రదాయాలకు అనుగుణంగా ఆలయంలో వేద మంత్రాల నడుమ సామూహికంగా జంధ్యాలు మార్చుకున్నట్టు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

చెన్నారావుపేట : మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన గాండ్ల ప్రదీప్, కట్టూరి మంజుల, కొండపర్తి దివ్యలక్ష్మి, ఖాదర్‌పేటలో ముస్కు వినయ్, లక్కర్సు శృతి, చెరువుకొమ్ము తండాకు చెందిన వాంకుడోతు నవీన్, భూక్య వినోదలకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మహిళా విభాగం జిల్లా కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ రమ బాయి మైబూసింగ్, గ్రామ కమిటీల అధ్యక్షులు ననుమాస వీరస్వామి గౌడ్, మహేందర్, మాజీ ఉపసర్పంచ్ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం

దామెర : మండల కేంద్రంలో పునర్నిర్మిస్తున్న పోచమ్మ ఆలయ ప్రతిష్ఠాపన ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం సుప్రభాత సూక్తోపనిషత్ పారాయణం, గ్రామానికి తోరణ బంధన, గణపతిపూజ, పుణ్యాహవచనం, కంకధారణ, అఖండ ప్రజ్వలన, అగ్ని ప్రతిష్ఠ, బ్రహ్మగణ మండపారాధన, గణపతి హోమం, నైవేద్యం, పంచగవ్యప్రాశన, అంకురారోపణ, మండపారాధన, మండప హోమం, జలాధివాసం, తీర్థప్రసాదముల సమర్పణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం పూజలు, సమస్త దేవతా ఆరాధన, సర్వతోభద్ర మండల, ఉపమండప హవాహనం, పోచమ్మ తల్లి దేవతా అభిషేకాలు, మూర్తి హోమాలు, నైవేద్యం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ తాటికొండ రాజేందర్ మట్లాడుతూ 20న మంగళవారం విగ్రహాల ఊరేగింపు, 21న బుధవారం విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు.